# అధికార్ల అన్యాయాలు



ఎ. సి. సుబ్బారెడ్డి.

ధాన్యం ఉత్పత్తిదార్ల పరేశాన్లు మిక్కుటం. అధికాహారోత్పత్తి అని అనటమేగాని దానికై రైతుకు ప్రభుత్వం సహాయపడిందెక్కడా కనుపించదు. అసలు మనకు కావలసిన ధాన్యం 25 కోట్లటన్నులు. గోధుమలు 10 కోట్ల టన్నులు. ఇందుకుగాను మనకిపుడు లభ్యమయ్యేది 9 కోట్ల టన్నుల గోధుమలు. 21 కోట్ల టన్నుల వరి. అవగా కావలసిన 35 కోట్లలో లభ్యమయ్యే 30 కోట్లను మినహాయిస్తే 5 కోట్ల టన్నులు కొరవపడుతుంది.

పోరంబోకులు వగైరా పొలాలు పేదరైతులకిప్పించి వారిచేత విస్తారంగా సాగుచేయిస్తే ధాన్యం ఉత్పత్తి ఎక్కువవుతుంది. కాని పెద్దరైతులంటే అనేక కారణాలవల్ల జంకవలసిన అధికార్లవల్ల ఆ పని జరగటం దుర్లభం. మనకు కనీసం 4 కోట్ల టన్నుల బియ్యం అవసరం. బర్మా మిత్రమండలి చేజారి పోవటంతో గొప్పచిక్కు కలిగింది. సస్యాభివృద్ధిని కాంక్షించే ప్రభుత్వమైతే, రైతుకు పొలానికి మంచి సత్తువలు, సుకరంగా పనిముట్లు సప్లయి చేయవలసియుంది. అదేమీ జరగలేదు.

దుర్నీతి

అంతేగాదు. పండినపంటను సేకరించటంలో అధికారుల దుర్నీతికి పాల్పడినారని చెప్పక తప్పదు. గ్రెయిన్‌పర్చేసింగ్ ఆఫీసర్ తమ యిష్టంవచ్చినట్లు 131 రూపాయలు రిక్విజిషన్ ధర నిర్ణయించారు. 120 రూపాయలు అక్విజిషన్‌ధరగా నిర్ణయించారు ఈ జిల్లాకలెక్టరుగారు ధాన్యపరీక్షచేయించి 142 రూపాయలకు కొనుగోలు చేస్తే ఒకటిన్నర, రెండురూపాయలు లాభం వుంటుందని తీర్మానించారు.

కడకు రైతుకిచ్చిన ధర 131 రూపాయలు మాత్రమే. ఇవతల తిరిగి ధర 6 అణాలు పెంచారు అంటే ఏమని? దొంగబజారుకు ప్రోత్సాహమిచ్చారన్నమాట. మొదటనే దాచుకోకుండా ధాన్యం ఇచ్చేసినవారికి తక్కువదొరికింది. అపుడు రహస్యంగా వుంచి పిదప బయటపెట్టినవారికి దరిమిలానెక్కువ ధరవచ్చింది.

నెల్లూరుజిల్లాలో 80 వేల చిల్లరటన్నుల ధాన్యం మిగులువుంటుందని అంచనావేశారు. ఏప్రిల్, మే, జూన్ మాసాలలో 700 టన్నులు నెలకు సేకరణకు వస్తుంది, ఇదేవిధంగా దరిమిలాకూడా వస్తుందనుకుని జిల్లాలో సేకరించవలసిన ధాన్యపు పరిమితిని నిర్ణయించుకుని అధికార్లు రైతులను తిప్పలుపెడుతున్నారు. వాస్తవమైనమాట ఏమిటంటే వారి నిర్ణయం తప్పులెక్కపై ఆధారపడివున్నది.

రిక్విజిషన్

ఈ సంవత్సరం వ్యవసాయపు ఖర్చులు మరీ జాస్తిగావున్నవి. కోతనానికి కావిగింజలు మిగిల్చి, కొదమ ధాన్యమంతా రిక్విజిషన్ ఐపోయింది. రైతు ఈసారి ఎట్లా కోలుకుంటారో మరి!

ఇదిట్లావుండగా పర్చేజింగ్ ఆఫీసర్ల ప్రవర్తనలో మరొక వైపరీత్యం కనుపిస్తున్నది. మొదట మిల్లుదారుతో, మరొక తంత్రమెరిగిన లైసెన్సుదారుతో రైతువద్దకు వెళ్లి 100 రూపాయలకు కొల్చుకుపోయేటట్లు సంతకములిచ్చి వచ్చి, పర్చేజింగ్ ఆఫీసర్‌తో అది రిపోర్టుచేసి, ఫలానా గ్రామాలలోని ఫలానా వారంతా ఫలానావారికే కొల్వవలసిందని రిక్విజిషన్ చేయించుకుని కడకు 131 రూపాయలు లెక్కనే ధాన్యాన్ని పొందుతున్నారని తెలిసింది.

దీనివల్ల రైతుకు చాలబాధ. ముఖ్యంగా నాలుగు. అయిదు పుట్లుగల రైతుకు మరీ ఎక్కువబాధ.

ఎక్కడిదీ అధికారం

పంటలు తక్కువగావుండే జిల్లాలకుగాను సమృద్ధిగా పండేచోట్లనుండి సేకరించి, సప్లయి చేయవలెననే విషయమునుగూర్చి వివాదమేలేదు. ఎందుకంటే అందరికి, సార్వమైనంతవరకు, ఆహారవస్తువులు సప్లయి అయ్యేటట్లు చూడటము మనధర్మము, కాని గ్రెయిన్‌పర్చేసింగ్ ఆఫీసరు కొంతమంది వ్యక్తులకు మాత్రమే ధాన్యము సప్లయిచేయుటకు కంట్రాక్టులు ఈయడము, కొంతమందికి ఈయకపోవడము చాల అక్రమముగ ఉన్నది. ప్రజలకు ఆహారవస్తువులు సప్లయిచేసే ప్రభుత్వ శాఖవారికి బియ్యము సప్లయి కావాలె. నిర్ణీతకాలములో ప్రత్యేకవ్యక్తులు తమకు సరిగా సప్లయి చేయలేరనే అభిప్రాయము పై శాఖవారికుండవచ్చు. కాని రైతులచే ఎన్నుకోబడిన లైసెన్సుదారులకుగూడ, వారు కంట్రాక్టులియ్యడానికి ఎందుకు ఒప్పుకోకూడదు? రైతులుఅందరుచేరి ఏర్పరచుకొన్న నెల్లూరు కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్‌వంటి సంస్థ మీదకూడ ప్రభుత్వమునకు ఈవిషయములో నమ్మకములేదు. దీనికి కారణమేమో తెలియదు. గ్రెయిన్ పర్చేసింగ్ ఆఫీసరు తనకు ఇష్టమైన ఏమిల్లు యజమానిదగ్గరకో మీ ధాన్యమును పంపండని రైతులకు ఉత్తరువులు చేయడములో ఏమైనా అర్థమున్నదా? ఈవిధముగా చేయడానికి ఆయనకేమైన ప్రత్యేకాధికారమున్నదా? మొదట ధాన్యము కొనుగోలుచేసి, తరువాత మిల్లుకుపంపే అధికారమాయనకు ఉన్నదేకాని. రైతును తన ధాన్యమును మూడవవాడెవరి దగ్గరకో చేర్చమనిచెప్పే అధికారము ఆయనకెక్కడ—

—కొరన కి.వ పేతిరో


మీ ఆనందము కొరకు మరల
వచ్చుచున్నది.



జెమిని
బాలనాగమ్మ

* డిసెంబరు 15 నుంచి

బెజవాడ — — — — — — — — — — శ్రీ మారుతీ టాకీసులో
గుంటూరు — — — — — — — — — — —సరస్వతీ టాకీసులో
తెనాలి — — — — — — — — — శ్రీ సత్యనారాయణ టాకీసులో
కర్నూలు — — — — — — — — — — — రాధా కృష్ణ టాకీసులో
ఏలూరు — — — — — — — — — — —రామకృష్ణా టాకీసులో

డిసెంబరు 22 నుంచి *

రాజమండ్రి— — — — — — — — —శ్రీ కృష్ణా పిక్చరు పాలెస్‌లో

ఇంకను మీకు అతి
ప్రియమైన పటమే

## అధికార అన్యాయాలు

వి.వ వేట కొంవ

దీని: ఒకవేళ ఒక రైతు తన ధాన్యమును గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరుకు మాత్రమే ఇస్తానని, ఆయన నిర్ణయించిన ఏ ఇతర వ్యక్తికిగాని ఇయ్యననిచెప్పితే అది తప్పు అవుతుందా?

అంతేకాక, ఆ ఆఫీసరు ధాన్యమును కొనుగోలు చేసేది పుట్టి 1 కి రు 131 ల చొప్పున ధాన్యముఅమ్మే రైతులయొక్క గ్రామములు మిల్లుకు ఎంత దూర మున్నావనే. అట్లా చేర్చడానికి ఖర్చు ఎంతయునా సరే. అవిలెక్కచెయరావు. అదరకు ధాన్యముతీసుకొని పోయి మిల్లుకు చేర్చవలసిందే.

అధారమేదో!

ఇటీవల ప్రభుత్వమువారిదృష్టి ఈవిషయములో కొంచెము మారినట్లు కనబడుతూవున్నది. ధాన్యపు ధర మిల్లుకుచేర్చితే రు 144 లు అని, తమగ్రామము లోనే అమ్మితే రు 140 అని ఇటీవల నిర్ణయించి నారు. పైన చెప్పినట్లుగా వడుగు బియ్యముపెలమీద 6 అణాలు ఎక్కువచేసినందువల్ల, పుట్టివద్దధర రు6 ఎక్కువ అవుతుంది. మునుపటి రు 131 ల రేటు ననుసరించి ఇప్పటిపెల పుట్టి 1-కి రు 137 అవు తుంది. మనజిల్లా కమిటీవారుచేసిన నిర్ణయముప్రకా రము పుట్టి 1-కి పెల రు 142 పైవిధముగ పెంచు పెంచినందువల్ల రు 148 కావలసియుండును. గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరు ఏర్పరచిన రు 144 ల పెల ఏఆధారముమీద నిర్ణయించినారో తెలియడములేదు. అంతేకాక ధాన్యము సేకరించడానికి అయ్యేఖర్చు కూడ రు 11 లనుండి రు 6 లకు తగ్గింపబడినది.

ఇట్లా ధాన్యము సేకరించడానికి ఖర్చు పుట్టికింత అని ఏర్పరచడమువల్ల రైతులకు ఎక్కువనష్టము కల్గు తుంది. ధాన్యము బందోబస్తు చేయడానికయ్యే ఖర్చు కూడ రైతుకు యివ్వించడము అవసరము.

మార్కెటింగ్ ఫెడరేషన్

ఇంకొక విషయమేమంటే ధాన్యము కొనుగోలు విషయమై మద్రాసు ప్రభుత్వము వారొక ఉత్తరువు చేసినారు. ఇట్లు చేయడములో ముఖ్యంగా మలబారు లోని పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, కొన్ని నియ మములను ఏర్పరచినారు. ఈ విషయములు క్రమ ముగా ఇతర జిల్లాలకుగూడ వర్తింపవచ్చు. కాని పై ఉత్తరువులో చాల లోపములున్నాయి. రైతులకు నష్టము గలిగించే విషయాలున్నాయి. కనుక రైతు లందరు ఐక్యముగ ఒకటిగాచేరి మన ఫెడరేషన్ వంటి సంస్థలద్వారా పనిచేస్తే, రైతుల సమస్యలను ఎన్నింటినో మనము సులభముగా పరిష్కరించుకొన వచ్చును.

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడ రేషను అనేసంస్థ మనజిల్లాలో ధాన్యము పండించే రైతులు స్వయముగా ఏర్పరచుకొన్నది. దీని ముఖ్య మైనపని ఈ ఫెడరేషనుసభ్యుల ధాన్యమును క్రమ మైనధరకు అమ్మిపెట్టడమే. అందుకుగాను 100 కి రు 1-0-0 మాత్రమే కమిషనుగా ఫెడరేషనుకియ్య వలసివుంటుంది. దీనివల్ల రైతులకు అనేక సౌకర్య ములు కలిగేటట్లు చేసుకోడానికి అవకాశాలు ఉన్నా యి. కనుక దీనిసహాయముతో రైతులు మంచిస్థితికి రావచ్చునని నా మనవి.

---

## పశువుల కంచ మాగాణి భూమి కౌలుకు !

★

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టువారివల్ల మాల్లూరుపేట డివిజన్ ఇలాకా కారికాడు గ్రామము చాలూకు 1 అయిటము యె 150-48 ట్లు పశువుల కంచె, 2 అయిటము యె 48-48 ట్లు మాగాణి 12-8-44 తేదిన జరుపబడిన బహిరంగ వేలములో నేను కొనుగోలు చేసియున్నాను. సదరు రెండు అయి టములు రెండు సంవత్సరములకు మించకుండా కౌల్లకు యివ్వబడును. కావలసినవారు స్వయముగా గాని లేదా పోస్టల్‌ద్వారాగాగాని వివరములు కను గొనవచ్చును.

షరా:— పశువులు కంచలో అగు గడ్డి పశువులు మేసిన చాలా బలమునిచ్చును. యీకంచలో గడ్డితో పాటు మంచి వంటచెరుకు కూడా అగు ప్రదేశము.

పి. యం. వెంకటేశ్వర్లు,
ముప్పవరం, పెరిదేపి పోస్టు.
(వయా) ఒంగోలు.

---


### జమీన్ రైతు చందా:

| | |
|---|---|
| సంవత్సరానికి | 5—0—0 |
| అర్ధ సంవత్సరానికి | 2—12—0 |
| విడి ప్రతి | 0—1—6 |

---

క్రిస్మసుకు

### రాళ్లమర్చిన చేతిగడియారాలు



సరియైనగంట. గట్టిమెషిన్. చాల కాలం మనేది. అందమైనరకం. 15 సం॥గ్యారంటీ. క్రోమియంకేసు రు.15½ మేలురి రు 16½ లు. రేడియం జు రు.21. మేలురి రు. 23. 14 క్యా. రోల్డుగోల్డు ప్లేటుది రు. 21/-. మేలురి 23/-. రెక్టాంగులరు క్రోమియం 8రాళ్లది రు.27. మేలురి రు29. రోల్డుగోల్డు 8 రాళ్లది. రు 33/- పెద్దసాము రు. 39. పోస్టేజి 10 అణాలు. ప్రతిఆర్డరుకు 1 పొకెట్ పేనా. ఒక మనివర్సుబకసస్సు ఉచితము. కేటలాగు స్టాకయిపోయింది. Order in English.

Calcutta Watch Co (Sec 150)
P. B. 12203. Calcutta.

---

### ఇండియన్ బెల్డోనా

(రిజిస్టర్డు)

ఇది హిందూదేశపు శాస్త్రీసంతములగు మూలి కంచే చేయబడిన అద్భుత గుణములగల పలాస్త్రి. పక్షిజనము, అండవాతము, బాటీలు, రాచపుండ్లు. అర్ధశిర, పరితెగడ్డలు, గవద బిళ్ళలు, సర్పాడి, కాల్పులు, బెణుకులు, కుక్క, ఎలుక కాట్లకు, గాయాలకు మొద లగు పలువైద్యములు కువశరించును.

గుర్తు

### సుఖవిరేచన బిళ్లలు

వాంతి, వికారము లేక మలకోశమును శుద్ధి పరచును. ప్రేగులకు సంబంధించిన సకల రోగముల నివారించును. పత్యములేదు.

ఇవిగాక మూలికాప్రయోగముచే తయారు కాబడిన లోహ, పాషాణ, భస్మ సిందూర ములు మావద్ద దొరకును. వారువిధములు మందులో నుండును. మాక్యాటలాగుచూడండి.

**సిద్ధా ఫార్మసీ - తెనాలి.**

---

# డిసంబరు 14 నుంచి విడుదల!

శ్రీ జగదీశ్ ఫిలిమ్సువారి

# * తాసిల్దార్ *

(తెలుగు)

★

డైరెక్టర్:

## వై. వి. రావు



★

విడుదల స్థలాలు:

| | |
|---|---|
| లక్ష్మీటాకీస్ | బెజవాడ |
| జయాటాకీస్ | రాజమండ్రి |
| అమృత టాకీస్ | గుంటూరు |
| పూర్ణాథియేటర్ | వైజాగ్ |
| రత్నా | తెనాలి |

★ ★

**22** డిసెంబరు నుంచి

| | |
|---|---|
| వినాయక సినిమా | నెల్లూరు |
| బృందావన టాకీస్ | బందరు |

**Release through**

NARASU PICTURES CIRCUIT

*H. O: MADRAS* — *Branch:* Gandhinagar, BEZWADA.

---

## కావలి. డి ము. కోర్టులో

స్మాలు 607/1940.
E. P. No. 193/1943.

వాది: బద్వూరి శ్రీరాములు, పాకీన సర్రవాద తా॥ వుదయగిరి

ప్రతివాది: యిలారి కొండయు, పెద్దగూడూరు రైల్వే స్టేషనులో స్వీపరు.

ప్రతివాది చాలూకు జప్తి కాబడిన స్థిరాస్తిని సేల్‌కు కోరినందుకు సేల్ నోటీసుకు 10-1-1945 తేది వాయిదావేయున్నారు. వాయిదారోజు 10 గం టలకు ప్రతివాది కోర్టుకు హాజరు కావియెడల జప్తి ఆస్తికి పాటలు నిర్ణయించి యాలముకు వుత్తరువు చేయబడును.

యం. వెంకటనారాయణయ్య
వాది ప్లీడరు.

Printer, Publisher & Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168. Danduvari Street, Nellore.